## బోనాల పండుగకు ముందే పెండింగ్

# అభివృద్ధి పనులు పూర్తి చేయాలి





**-జీహెచ్ఎంసీ ఈఈ కార్తీక్‌ను కోరిన నాయకోటి పవన్ కుమార్.**

**కొత్తపేట - 10 జూలై (మహప్రభ)**
కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ జీహెచ్ఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈఈ కార్తీక్ ని మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రానున్న ఆషాఢ మాసం బోనాల మహోత్సవాల నేపథ్యంలో కొత్తపేట డివిజన్ పరిధిలోని అమ్మవారి దేవాలయాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారని, దెబ్బతిన్న రోడ్ల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని ఆయన అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కార్పొరేటర్ ఫండ్స్ ద్వారా ఇప్పటికే మంజూరై పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించి, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఈఈ కార్తీక్ గారిని కోరారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ ప్రధానంగా ఈ క్రింది పనులను అత్యవసరంగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు మోహన్ నగర్ సీటీవో కాలనీ ఎస్‌బిహెచ్ కాలనీ మీదుగా పోచమ్మ దేవాలయం వరకు రూ.80 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి. మోహన్ నగర్ జనప్రియ చేంజ్ ఆఫ్ కు సంబంధించిన పెండింగ్ పనులను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలి. కొత్తపేట బురుజు మైసమ్మ దేవాలయం పరిసర ప్రాంతంలో రూ.84 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, బోనాల పండుగకు ముందే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. అదేవిధంగా, ఈరోజు ప్రారంభమైన ఎస్ఆర్ఎల్ కాలనీ నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సహకరించి, ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన జీహెచ్ఎంసీ ఈఈ శ్రీ కార్తీక్ కి నాయకోటి పవన్ కుమార్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కొత్తపేట డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా నాయకోటి పవన్ కుమార్ పేర్కొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంలో న్యూ గడ్డిఅన్నారం కాలనీలో ఇంటింటికీ ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ

**-బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి.**





**గడ్డి అన్నారం - 10 జూలై (మహప్రభ)**
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని న్యూ గడ్డిఅన్నారం కాలనీలో అర్హులైన ఓటర్లకు మాజీ కార్పొరేటర్, బీజేపీ నాయకులు బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారమ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్లు బి ఎల్ ఓ లు సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారమ్‌ల ప్రాముఖ్యత, వాటిని సక్రమంగా నింపే విధానం, సమర్పణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తన పేరు, చిరునామా మరియు ఇతర వివరాలను ఓటరు జాబితాలో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఎన్యుమరేషన్ ఫారమ్‌లను పూర్తిగా నింపి నిర్ణీత గడువులోపు సమర్పించాలని కోరారు. అలాగే ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్లను బీ ఎల్ ఓ లను సంప్రదించి అవసరమైన సమాచారం తెలుసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా పకడ్బందీగా ఉండేందుకు ప్రతి ఓటరి భాగస్వామ్యం అవసరమని, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బీఎల్ఏలు, బీఎల్‌వోలు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మల్లికార్జున్ గౌడ్



**మెదక్ జిల్లా -10జులై (మహాప్రభ )**
మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్ శుక్రవారం శ్రీశైల క్షేత్ర దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైల క్షేత్రం నుంచి తీసుకొచ్చిన స్వామివారి ప్రసాదాన్ని హరీష్ రావు గారికి అందజేశారు. అనంతరం తన జన్మదినం సందర్భంగా హరీష్ రావు ఆశీస్సులు తీసుకోగా, ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.అనంతరం మాజీ డిప్యూటీ స్పీకర్ బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మా దేవేందర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీశైల క్షేత్రం నుంచి తీసుకొచ్చిన స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పద్మా దేవేందర్ రెడ్డి కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ గడ్డమీది.కృష్ణ గౌడ్, న్యాయవాది జీవన్ రావు, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా.నరేందర్, మున్సిపల్ కౌన్సిలర్ దీపక్ కుమార్,యువ నాయకులు కిరణ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ రోజు ఉచిత డయాబెటిస్ స్క్రీనింగ్ క్యాంపు విజయవంతం

**-ఆరోగ్య సూత్రాలు పాటిస్తే మధుమేహాన్ని నియంత్రించవచ్చు: లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ**




**తూప్రాన్, జూలై 10 (మహా ప్రభ)**
నేటి ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని ప్రముఖ వైద్యులు లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ సూచించారు. తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సుష్మా హాస్పిటల్ ఆవరణలో నిర్వహించిన 10వ రోజు ఉచిత డయాబెటిస్ స్క్రీనింగ్ క్యాంపును ఆయన ప్రారంభించి రోగులకు రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించారు.
ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ సింహ మాట్లాడుతూ, మధుమేహం నిశ్శబ్ద వ్యాధి కావడంతో ప్రతి ఒక్కరూ నిర్దిష్ట వ్యవధిలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, మానసిక ప్రశాంతత, సరిపడా నిద్ర, వైద్యుల సూచనల మేరకు మందులు వాడటం ద్వారా మధుమేహాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజల్లో మధుమేహంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా తూప్రాన్ లయన్స్ క్లబ్ పదిరోజులుగా ఉచిత స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ శిబిరానికి ప్రజలు విశేషంగా స్పందించి తమ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించించుకోవడం సంతోషకరమన్నారు.క్యాంపులో పాల్గొన్న రోగులకు అవసరమైన వైద్య సూచనలు, జీవనశైలి మార్పులపై అవగాహన కల్పించారు. తూప్రాన్ లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలు శిబిర నిర్వహణలో పాల్గొన్నారు.

## స్వంత నిధులతో హైమాస్ట్ లైట్ ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకుడు వడ్డె రమేష్





**దేవరకొండ జూలై10 ( మహా ప్రభ )**
ఈ రోజు పి ఏ పల్లి మండలం పుట్టాం గండి గ్రామ పంచాయతీలో బి. ఆరఎస్. పార్టీ మాజీ గ్రామ శాఖ ఆదేశానుసారం పి ఏ పల్లి మండలం పుట్టాం గండిలో బి ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో హైమాక్స్ లైట్ తమ స్వంత నిధులతో హైమాక్స్ లైట్ ను నిర్మించి ప్రారంభించడం జరిగింది అనంతరం మాజీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ శాలువాతో సతరించారు ఈ కార్యక్రమంలో పట్టం గండి గ్రామ పంచాయతీ బోర్స్ మాజీ గ్రామ శాఖ నాయకులు మూడవత్ జవహర్ లాల్, గుడి బొవోజి బిచ్య నాయక్,నాగేశ్వర్ రావు గణేష్, వెంకట్ రామ్, సరియ నాయక్,శ్రీను,లాలూ,చిన్న నాయక్, బాలాజీ,నక్కల్ పెంట తండా మాజీ ఉప సర్పంచ్ జవహర్ నాయక్,అంతిలాల్,వద్దిపట్ల బిర్ ఎస్. సర్పంచ్ శ్రీను,వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ఎంకన్న, చింతల్ తండా మాజీ సర్పంచ్ శ్రీను,సర్దార్,మల్లపురం బిఆర్ ఎస్. గ్రామ శాఖ అధ్యక్షులు మురళి,అజ్మపురం మాజీ సర్పంచ్ రామ కృష్ణ,వద్దిపట్ల ఉమ్మడి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రామావత్ అమృ నాయక్ , సుర నాయక్, తదితరులు పాల్గొనారు

## ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు




**రామాయంపేట, జూలై 10 (మహాప్రభ)**
జాతీయ విద్యార్థి దినోత్సవం పురస్కరించుకొని రామాయంపేటలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు.
**జెండా ఆవిష్కరణ:** ర్యాలీ అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి, విద్యార్థి ఐక్యత, జాతీయ చైతన్యాన్ని చాటే నినాదాలు చేశారు.
**విద్యార్థుల భాగస్వామ్యం:** ఈ కార్యక్రమంలో పలు కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ భావాల పరిరక్షణకు కట్టుబడి ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు.దేశ సమగ్రత, విద్యా వ్యవస్థ బలోపేతానికి విద్యార్థులు ముందుండి కృషి చేయాలని సభలో తీర్మానించారు.

## రామాయంపేట మున్సిపాలిటీలో గృహ గ్యాస్ దుర్వినియోగం

**-హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో డొమెస్టిక్ సిలిండర్ల వాడకం.. ప్రజల ఆగ్రహం**






**రామాయంపేట, జూ లై 10 (మహాప్రభ)**
రామాయంపేట పట్టణంలో గృహ అవసరాలకు ఇచ్చే డొమెస్టిక్ LPG సిలిండర్లను హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, మిర్చి బండ్లలో చట్టవిరుద్ధంగా వాడుతున్నారని స్థానికులు ఆరోపించారు.
**గ్యాస్ కొరతతో ఇబ్బందులు:** ఇండ్లలో వంటకు గ్యాస్ దొరకక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బ్లాక్‌లో అమ్మకాలు జరగడం వల్ల గృహాలకు సరఫరా సరిగా లేదని వాపోతున్నారు. దీంతో చాలా మంది డీజిల్ స్టవ్‌లు లేదా కట్టెలతో వంట చేసుకునే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.
**అధికారులు నిర్లక్ష్యం:** ఈ విషయంపై పై అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. గ్యాస్ ఏజెన్సీలు, మున్సిపల్ సిబ్బంది కలిసి ఆకస్మిక తనిఖీలు చేసి దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.
**చట్టపరమైన చర్యలు అవసరం:** గృహ గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు వాడడం చట్టరీత్యా నేరం. దీనివల్ల ప్రభుత్వానికి నష్టంతో పాటు సామాన్య ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించి చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

**-రామాయంపేటపట్టణం లో 7వ వార్డు, గోలివర్తి**



**రామాయంపేట జూలై 10 మహా ప్రభ**
**వివరాలు:**
పట్టణంలోని 7వ వార్డు గోలివర్తిలో శుక్రవారం సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గతంలో గ్రామంలో నలుగురు డెంగ్యూ, మలేరియా బారిన పడిన నేపథ్యంలో వైద్యులు, మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.
**సూచనలు:**
- ఇళ్లలో నీరు నిల్వ ఉండే కుండీలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఉపయోగంలో లేని వస్తువులు తొలగించాలని సూచించారు.
- రోడ్లపై గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉంటే వెంటనే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు.

**పాల్గొన్నవారు:**
మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడలావణ్య నాగరాజు, కౌన్సిలర్లు గుగులోత్ రవి, పుట్టి సందీప్, దేవుని రంజిత్, డీసీసీ ఉపాధ్యక్షులు చింతల యాదగిరి, డీసీ కార్యదర్శి పోచమ్మల గణేష్, మాజీ పట్టణ అధ్యక్షులు దాసి స్వామి, మాజీ కౌన్సిలర్ బోర్ర అనిల్, సీనియర్ నాయకులు చింతల స్వామి, తోంటవాలి యాదగిరి, పరశురాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు విరాట్, భాను, నరేందర్, సుధీర్ గౌడ్, గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట PACSలో కోట్ల రూపాయల అక్రమాలు

- ఆడిట్‌లో లోపాలు బయటపడ్డా చర్యలు లేవని రైతుల ఆగ్రహం




**రామాయంపేట, జూలై 10, (మహాప్రభ)**
రామాయంపేట PACSలో రైతుల సొమ్ము లూటీ జరిగిందని, ఆడిట్‌లో అక్రమాలు తేలి మూడు సంవత్సరాలు గడచిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు .. ఆడియో వైరల్ లో బూతు పురాణం సంభాషిస్తున్నారు డబ్బుల పంపకాలలో సంభాషిస్తున్నారు: PACS చైర్మన్ లంచాల గురించి మాట్లాడిన ఆడియో రికార్డు వైరల్ అయినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ఇన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగినా అధికారులు వివరాలు కూడా వెల్లడించడం లేదని మండిపడుతున్నారు.

**రైతుల డిమాండ్:** స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి విచారణ జరపవలసిందిగా కోరనైనది రైతులకు రావాల్సిన రుణాలు, సబ్సిడీలు అందక ఇబ్బంది పడుతున్నామని, గ్రాజూను కాపాడేందుకు వెంటనే సమగ్ర విచారణ జరిపి నిందితులను శిక్షించాలని వారు కోరుతున్నారు.

# జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని వినతి

**-జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని ఖమ్మం ఆర్ఎం కు వినతి పత్రం అందించిన**

**-ఖమ్మం జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ హెచ్ 2843 జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్**



**ఖమ్మం జూలై 10, (మహాప్రభ)**
రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారు. ఇందులో భాగంగా ఆర్టీసీ సంస్థకు కూడా సేవలందిస్తున్న విషయం తమరికి తెలిసిందే. ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా మాయొక్క జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సదుపాయం అమలు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. అయితే గత కొంతకాలంగా 1/3 చార్జీలు అంటూనే దాదాపు 50% చార్జీలు వసూలు చేస్తున్నారు. దీనివల్ల జర్నలిస్టులకు భారమవుతుంది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులకు ఈ 1/3 చార్జీలు భరించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేకపోయినప్పటికి జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ ప్రభుత్వానికి, ప్రజలకు, ఆర్టీసీ సంస్థకు సేవలందిస్తున్నారు. అటువంటి జర్నలిస్టులు వార్తల సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాల్సి రావడం వల్ల వారిపై ప్రయాణ చార్జీల భారం పడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ...మా కొద్దిమంది జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరం. కావున దయచేసి జర్నలిస్టులకు అన్ని అర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని, అదేవిధంగా ఇతర రాష్ట్రాలకు వెళ్ళే తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో కూడా ఈ సదుపాయం కల్పించాలని TWJF H- 2843 జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ , జిల్లా కార్యదర్శి అర్వపల్లి నగేష్, తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ రీజినల్ మేనేజర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్ , అంతోటి శ్రీను, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంటేల కుమార్, నగర అధ్యక్షులు కప్పల మధు, నగర ప్రధాన కార్యదర్శి ఎలిసెట్టి రామకృష్ణ ,గుజ్జు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై విస్తృత అవగాహన కార్యక్రమం



**కూకట్పల్లి జూలై 10, (మహాప్రభ)**
జూలై 10, 2026న ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ఆదేశాల మేరకు, కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్ డివిజన్ పరిధిలోని పల్లి కాలనీ, గోపాలనగర్, సిక్స్త్ ఫేజ్, సర్దార్ పటేల్ నగర్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో బీఎల్‌వోలు, బీఎల్ఏ సభ్యులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటు హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదైందో లేదో ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని, అవసరమైతే వివరాలను సరిచేసుకుని, ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు. అలాగే, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు కీలకమని, ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, కుటుంబ సభ్యులు మరియు పరిసర ప్రాంత ప్రజలకు కూడా ఎస్ఐఆర్ ప్రాముఖ్యతను వివరించి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖాజా నవీన్, ఎం. త్రినాథ్, భీమేశ్వర్ రావు, రాము, విద్యాసాగర్ రావు, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో నూతన 'వాసవి మినీ ప్రైవేట్ థియేటర్' ప్రారంభం

- వేడుకలకు సరికొత్త వేదిక



**జమ్మికుంట జూలై 10, (మహాప్రభ)**
జమ్మికుంట పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్‌లో, భారత్ గ్యాస్ కార్యాలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన 'వాసవి మినీ ప్రైవేట్ థియేటర్'ను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు ఇదొక చక్కని వేదిక అని పేర్కొన్నారు. పుట్టినరోజు వేడుకలు, వివాహ వార్షికోత్సవాలు, కుటుంబ కలయికలు మరియు స్నేహితుల ప్రత్యేక సమావేశాలను ప్రైవేట్ వాతావరణంలో, ఆహ్లాదకరంగా నిర్వహించుకోవడానికి ఈ థియేటర్ ఎంతో అనువుగా ఉంటుందని ఆయన తెలిపారు. థియేటర్ నిర్వాహకులు యాద శ్రీధర్, అనంతుల సురేష్, తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్లను అభినందిస్తూ, వారి కొత్త ప్రయత్నం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందా రాజు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లెంకలపల్లి శరత్, బచ్చు భాస్కర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్ల పీఏసీఎస్ నూతన చైర్మన్‌గా బొలసాని, భీమ్ రెడ్డి ప్రమాణ స్వీకారం....



**కుల్కచర్ల మండలం జూలై 10, (మహాప్రభ)**
కుల్కచర్ల మండల కేంద్రంలో పీవీఆర్ గార్డెన్‌లో పీఏసీఎస్ నూతన చైర్మన్లుగా బాధ్యతలు స్వీకరించిన బొలుసాని భీమ్ రెడ్డి, ఎల్పుటి అశోక్ కుమార్‌లకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, సహకార సంఘాలు రైతులకు మరింత చేరువై వారి అవసరాలకు అనుగుణంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సహకార సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "కావ్యాస్ ఫార్మాసి" ప్రారంభం.



**కుత్బుల్లాపూర్ జూలై 10, (మహాప్రభ)**
గాజుల రామారం డివిజన్ గాజుల రామారం రాంకీ అపార్ట్మెంట్స్ వద్ద "కావ్య, సురేష్" గార్ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "కావ్యాస్ ఫార్మసీ" ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సాయిబాబా, చిన్నా చౌదరి, ప్రసాద్, గౌస్, మహేష్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అమలు చేయాలి

**మందమర్రి జూలై 10, (మహాప్రభ)**
ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిజమైన అర్హులకు పార దర్శకంగా అమలు చేయాలని బిఆర్ఎస్ నాయకులు బండారి సూరిబాబు,ఎం డి. అబ్బాస్,కొంగల తిరుపతి రెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ సమావేశంలో వారు మాట్లాడుతూ నిలువ నీడ లేని నిరుపేదలకు గూడు కల్పించాలనే సంకల్పంతో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రజాపాలన ప్రభుత్వం నిజమైన అర్హులకు కాకుండా అనర్హులకు అందజేసే విధానం కొనసాగుతుం దని ఆరోపించారు.గత రెండు సంవత్సరాల క్రితం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లఅమలు కోసం జాబి తాను రూపొందించి సర్వేలు చేపట్టి 560 ఇళ్లలో 250 ఇళ్లను అర్హత పొందిన వారికి అందజే శారని అన్నారు. ఇటీవల విడుదల చేసిన జాబితా లో గతం లొ ఇళ్ల



అమ లుకు అర్హత సాధించిన పేర్లను తొలగించి మరో జాబితాను రూపొందించా రని అన్నారు.గతంలొ అర్హత జాబితాలో ఉన్న వారు ఇప్పుడు సంప న్నులు ఎలా అయ్యారని ప్రశ్నించారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల అమలులో పూర్తిగా అవినీతి జరుగు తుందని,నిజమైన అర్హు లను కాకుండా అనర్హు లకు అమలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగు నంగా నిజమైన అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందజేయాలని డిమాండ్ చేశారు.అర్హుల తొలగింపు పై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. అలాగే మందమర్రి మున్సిపాలిటీలో బి ఎల్ వో లు చేపడుతున్న సర్ పక్రియ స్థానిక ప్రజలలో గందరగోళం నెలకొందని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బి ఎల్ వో లు ప్రజలకు కనీస అవగాహన కల్పించకుండా ఫారాలు అందజేసి వెళ్తున్నారని అన్నారు.ఫారాలు నింప డం తెలియని పరిస్థితి నెలకోనడం తో తీవ్ర ఆలస్యం ఏర్పడి ఓట్లు గల్లంతు అయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు.ఈ సమావేశంలో బత్తుల శ్రీనివాస్,ఓ.రాజశేఖర్. తోట సురేందర్,పల్లె నర్సింగ్,దాసరి రాజనర్సు, గొర్రె రాంచందర్,భూపెల్లి కనకయ్య,మాజర్, మొగురం శ్రీనివాస్,సిపెల్లి సాగర్,డబ్ల్యూ.సురేందర్,పాల్గొన్నారు.

# 16వ వార్డు లో హెల్ప్ డెస్క్ పరిశీలించిన తహసిల్దార్

**మక్తల్ జూలై 10, (మహాప్రభ)**



మక్తల్ మున్సిపాలిటీ 16 వ వార్డులో సర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంలో భాగంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను గురువారం తహసిల్దార్ సతీశ్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్ సైతం పాల్గొని హెల్ప్ డెస్క్ తీరు తెన్నుల గురించి వివరించారు సర్ ప్రక్రియ లో భాగంగా ఒక్క ఓటు కూడా కోల్పోకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి అవసరమైన అన్ని పత్రాలను సిద్ధంగా ఉంచుకొని పూర్తి సమాచారం బీఎల్వోలకు అందించి ఫారాలను నింపి ఓటు హక్కు కోల్పోకుండా చూసుకోవాలని సూచించారు నిర్ణీత గడువులోగా ఫారాలను అందజేయాలని కోరారు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్కూరి రవికుమార్ స్థానిక నాయకులు రాజశేఖర్ తౌఫిక్ అహ్మద్ మహమ్మద్ యూసుఫ్ నాదర్ జావిద్ తదితరులు ఉన్నారు

# బుర్డిపాడు గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ.

**-ఆవిష్కరించిన జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హుగ్గెల్లి రాములు.**



**జహీరాబాద్ జూలై 10, (మహాప్రభ)**
జహీరాబాద్ మండల పరిధిలోని బూర్దిపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్జీ రాములు హాజరై ఆవిష్కరించారు. గ్రామకుడల్లో ఏర్పాటుచేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రజల సమస్యలు పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ముందు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇండ్లు పెన్షన్లు తదితర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లికార్జున్ వార్డు సభ్యులు స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

